18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 29 జనవరి 2025
పేజీలు : 10

విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో

# చదువుకునే అవకాశం

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 28)ః జిల్లాలో ఉండే అన్ని వసతి గృహాలలో మౌళిక సదుపాయాలు కలిపించి మంచి వాతావరణములో విద్యార్థులు చదువుకునే ఆవకాశం కలిపించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మిగతా 2లో

# రాష్ట్రంలో ప్రత్యేక టూరిజం పాలసీని తీసుకొస్తాం

- ఎకో టూరిజన్ని ప్రోత్సహిస్తాం
- తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకృతి వనంగా మారుస్తాం
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సిఎం రేవంత్ రెడ్డి ప్రోత్సాహం అభినందనీయం : సినీ నటుడు చిరంజీవి





శంకరపల్లి మేజర్ న్యూస్ (జనవరి 28) : తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక టూరిజం పాలసీని తీసుకొచ్చి, రాష్ట్రంలో ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున శంకర్పల్లి మండలం ప్రొద్దుటూరు గ్రామ శివారులో గల ప్రపంచ స్థాయి ఎక్కువ ఫ్రెండ్లీ ఎక్స్ పిరియం పార్కును సినీ నటుడు చిరంజీవి, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే అక్కడ ఉన్న టెంపుల్, హెల్త్, ఎకో టూరిజం చాలా ముఖ్యమైందని అన్నారు. మిగతా 2లో

నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి

# రూ.15.59 కోట్లు మంజూరు

- బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం
- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం
- కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం నా సంకల్పం - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 28) కల్వకుర్తి నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్ ఆర్ ఎం గ్రాంట్ క్రింద 15 కోట్ల 59 లక్షల 40 వేల రూపాయలను మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం ఆమనగల్లు లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంజూరైన నిధుల ద్వారా మాడుగుల మండలం ఇర్విన్ నుండి కుర్మేడ్ గేటు వరకు 2.40 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి పల్లె తండా మీదుగా అందుగుల వరకు రెండు కోట్లు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి అందుగుల వరకు మిగతా 2లో

విద్యార్థులకు ఇంగ్లీష్ సులువుగా

# అర్థమయ్యేలా బోధించాలి

జిల్లా కలెక్టర్ గౌతం



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 28) : డిజిటల్ క్లాసులలో వచ్చే ఇంగ్లీషు విద్యార్థులకు సులువుగా అర్దమయ్యేలా ఉండేలా చూసుకోవాలని హెడ్ మాస్టర్ కు సూచిస్తూ, పదవ తరగతి విద్యార్థులు బాగా చదువుకొని వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్దులకు మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం భోదించారు. మిగతా 2లో

# కాంగ్రెస్ తోటే పేదల అభివృద్ధి

- పేదల ఇంట్లో కళ్యాణ కాంతులు
- కార్పొరేట్ స్థాయిలో పేదలకు వైద్యం అందిస్తాం
- అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్



కోటపల్లి మేజర్ న్యూస్ (జనవరి 28)ః ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కోటపల్లి మండలం బుగ్గాపూర్ గ్రామంలోని డిఎంఆర్ ఫంక్షన్ హాల్లో మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 48 చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుబంధు, రేషన్ కార్డులను అందజేయడం జరిగింది అన్నారు. ప్రస్తుతానికి వచ్చిన లిస్టులో పేర్లు లేనివారు చింతించవద్దని అన్నారు. మళ్లీ దరఖాస్తులు చేసుకుంటే వారిని పరిశీలించి జాబితాలో చేర్చి అందరికీ పథకాలను అందించేలా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన ప్రతి ఒక్కటి కొంత ఆలస్యమైనా పథకాలన్నిటిని దశలవారీగా అందజేస్తామని తెలిపారు. మిగతా 4లో



# రాష్ట్రంలో ప్రత్యేక టూరిజం పాలసీని తీసుకొస్తాం





**మొదటిపేజీ తరువాయి...** అన్ని అవకాశాలు ఉన్న గత పాలకులు టూరిజంపై అవగాహన లేకుండా, ఇలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. గత పాలకుల తప్పిదం వలనే తెలంగాణ రాష్ట్రం టూరిజం లో వెనుకబడిపోయిందని అన్నారు. మన ప్రాంతంలో రామప్ప దేవాలయం, రాజరాజేశ్వరి దేవాలయం లాంటి మాధ్యమైనా దేవాలయాలు ఉన్న, టూరిజం లోమాత్రం అనుకున్న స్థాయిలో అభివృద్ధి చెందలేదని అన్నారు. అటవీ ప్రాంతాల సందర్శనకు మనం ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నామని, ఇది చాలా దురదృష్టకరమని తెలిపారు. అన్ని వనరులు ఉన్న తెలంగాణ రాష్ట్రం టూరిజం లో మాత్రం వెనుకబడిపోయిందని అన్నారు. ఎకో టూరిజంపై అసెంబ్లీలో కూడా చర్చించామని, త్వరలోనే టూరిజం అభివృద్ధిపై తమ ప్రభుత్వం దృష్టి సాధిస్తుందని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎకో ఫ్రెండ్లీ 25 వేలకు పైగా అన్ని రకాలైన మొక్కలు, పైవిద్యమున్న శిలలు, శిల్పాలు పొద్దుటూరులో 150 ఎకరాలలో ఏర్పాటుచేసిన ఎక్స్పీరియం చాలా అద్భుతంగా ఉందని అన్నారు. ఎక్స్ పీరియమ్ చైర్మన్ రాందేవ్ రావు చాలా అద్భుతంగా, గత 25 సంవత్సరాల నుండి ఎంతో కష్టపడి ప్రపంచంలో లభించే అన్ని మొక్కలను ఇక్కడ ఏర్పాటు చేయడం చాలా అద్భుతం అని అన్నారు. రాష్ట్రం ఆలోచనకు అనుగుణంగా ఈ పార్కు ఉందని తెలిపారు. ఎకోటూరుజంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలా ఏర్పాటు చేయాలని అనుకుందో, రాందేవ్ రావ్ కూడా ఇక్కడ పార్కును ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రాందేవ్ రావ్ ద్వారా గొప్ప ఆలోచన వచ్చిందని, రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే మొక్కలను రెండు మూడు సంవత్సరాలు పెరిగిన మొక్కలను ఇవ్వడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. రైతులు వరి పండించడమే కాకుండా, ఇలాంటి మొక్కలు పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవగాహన ఇవ్వాలని అన్నారు. రెండు మూడు సంవత్సరాలు పెరిగిన మొక్కలను ఇవ్వడం ద్వారా మొక్కలు ఎక్కువ బతుకుతాయని అన్నారు. వనజీవి రామయ్యకు భారత ప్రభుత్వం పద్మశ్రీ ఇచ్చిందని గుర్తు చేశారు. మొక్కలు నాటడంలో రాణించినందుకు ఆయనకు ఈ అవార్డు దక్కిందని అన్నారు. రామయ్యను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సినీ నటుడు చిరంజీవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహం అభినందనీయమని అన్నారు. అందరి కంటే ముందుగానే రాందేవ్ ఏర్పాటుచేసిన ఇక్కడి ప్రాంతం నాకు తెలుసనీ అన్నారు. ఇది ప్రారంభించినప్పుడు రాందేవ్ రావు మా ఇంటికి కొన్ని మొక్కలు తీసుకొచ్చి తనకు చూయించాడని, ఆ మొక్కలు చూడగానే ఇంతగానో సంతోషపడ్డానని, ప్రపంచంలో దొరికే మొక్కలను ఇక్కడ హైదరాబాద్లో చూడడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఎక్స్ పోరియంలో మొక్కలను చూస్తుంటే మనసుకు ఎంతో ఆనందంగా ఉందని, రాందేవరావ్ 25 సంవత్సరాలు కష్టపడి ఈ పార్కును అభివృద్ధి చేయడం సంతోషమని అన్నారు. షూటింగ్లకు కూడా ఈ పార్కు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇక్కడ ప్రాంతం పర్యాటక కేంద్రంగా త్వరలోనే ఏర్పడుతుందని అన్నారు.మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టూరిజం లో అభివృద్ధి చేయడానికి ఎన్నో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాందేవరావ్ ఏర్పాటు చేసిన ఈ పార్కు ఎంతో అద్భుతంగా ఉందని తెలిపారు. ఇక్కడ దొరికే మొక్కలు ప్రపంచంలో అన్ని దేశాలలో ఉండే మొక్కలను ఈ ప్రాంతంలో చూడడం సంతోషమని అన్నారు. ఈ పార్కు ద్వారా రాష్ట్రానికి వన్నె తెచ్చిందని, రాందేవరావ్ దీనిని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే కాల యాదయ్య మాట్లాడుతూ రాందేవరావ్ ఏర్పాటుచేసిన ఎక్స్పీరియం తమ ప్రాంతంలో ఉండడం గర్వించదగ్గ విషయమని అన్నారు. 25 దేశాల నుండి తెచ్చిన మొక్కలను ఈ ఎక్స్పీరియం లో చూడడం సంతోషమని అన్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని, రాందేవరావ్ ఏర్పాటుచేసిన ఈ పార్కు ద్వారా ఇక్కడ ప్రాంతంలో టూరిజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎక్స్పీరియం చైర్మన్ రాందేవరావ్ మాట్లాడుతూ తమ ఎక్స్పీరియం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం సంతోషకరమని అన్నారు. తమకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం పద్మశ్రీ వరజీవి రామయ్య, గ్రీన్ హార్ట్ ఆఫ్ ఇండియా సత్యనారాయణ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి, ఎంపీ లు విశ్వేశ్వర్ రెడ్డి, అనిల్ కుమార్, సీఎం రమేష్, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ద్రోహులే ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నారు

▶▶ మహేశ్వరంలో వేల గొంతులు లక్షల డప్పుల సన్నాహక ప్రదర్శన ▶▶ దండోరా దరువులతో దద్దరిల్లిన మహేశ్వరం



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అద్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ

మహేశ్వరం,మేజర్న్యూస్(జనవరి 28): భారత రాజ్యాంగంలోని మౌలిక సూత్రమైన సామజిక న్యాయానికి నిదర్శనంగా కొనసాగుతున్న ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్న మాలలు రాజ్యాంగ ద్రోహులుగా మిగిలిపోతారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అద్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలో వేల గొంతులు లక్షల డప్పుల సన్నాహక సమావేశం ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంట నోళ్ళ నరసింహా మాదిగ అధ్యక్షతన, సభకు ఆహ్వానితులను మహేశ్వరం బక్కని రవి మాదిగ వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 సమానత్వాన్ని సూచిస్తుందని ఎస్సీలలో సమానత్వం సాధ్యం కావాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలని అన్నారు.గత డెబ్బై ఏళ్లుగా ఎస్సీలలో ఉమ్మడి రిజర్వేషన్ విధానం కొనసాగింపు వలన ఒక్క మాల కులమే విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు అందుకొని 58 ఎస్సీ కులాలు తీవ్రంగా నష్టపోయి వెనకబడ్డారని అన్నారు. ఎస్సీలలో అంతర్గతంగా అసమానతలు తలెత్తాయని అన్నారు. ఈ అసమానతలు తొలగిపోవాలంటే ఎస్సీ వర్గీకరణ అమలు చేయడమే సరైన మార్గమని,తద్వారా రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 కోరిన సమానత్వ సాధన సాధ్యవుతుందని అన్నారు.జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం కల్పించడమే సామాజిక న్యాయం, సామాజిక న్యాయాన్నే రాజ్యాంగం కోరుతుందని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు అందించేలా వర్గీకరణ చేయడం ద్వారానే సామజిక న్యాయం అమలు జరుగుతుందని అన్నారు.ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి నిలువుటద్దంలా ఉంటుందని అన్నారు. కొంత మంది స్వార్థపరులైన మాలలు ఎస్సీ వర్గీకరణకు రాజ్యాంగం అంగీకరించదు అని అసత్యాలు,అబద్ధాలు మాట్లాడుతున్నారని తెలిపారు..వాళ్ళు చరిత్రలో రాజ్యాంగ ద్రోహులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వ వెంటనే అమలులోకి తీసుకు రావాలని డిమాండ్ చేశారు.అందుకోసం ఫిబ్రవరి 7 న వేల గొంతులు లక్షల డప్పుల ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు

ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్,మిట్టపల్లి సురేందర్, దవ్వు ఎల్లన్న హనుమగళ్ళ చంద్రయ్య మాదిగ ఓత్తుల రఘుపతి మాదిగ ,ఆనందం యాదయ్య మాదిగ, రావుగాళ్ళ బాబు మాదిగ ఎమ్మెస్ పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కట్ట గల ప్రశాంత్ మాదిగ, సురేష్ , కృష్ణ మాదిగ, శివశంకర్ మాదిగ, నరసింహ మాదిగ సత్యం మాదిగ కృష్ణ, రవీందర్, రమేష్, మనోహర్, ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ, నడి కూడా అర్జున్ మాదిగ, శేఖర్, జంగయ్య భాను ప్రసాద్, బోర రవి మాదిగ, సాయిలు, జంగయ్య కృష్ణ మ్మార్పీఎస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో

# చదువుకునే అవకాశం



**మొదటిపేజీ తరువాయి...** మంగళవారము కలెక్టరేట్లో కార్యాలయ సమావేశము హాలు నందు ఎస్సి, బిసి, గిరిజన సంక్షేమ అధికారులు, వసతి గృహాల వార్డెన్లతో ఏర్పాటు చేసిన సమావేశములో అయన మాట్లాడుతూ జిల్లాలో ఉండే అన్ని వసతి గృహాలకు ఇప్పటికే మొదటి విడతగా మంజూరు చేసిన నిదులతో వసతి గృహాలలో రిపేర్ పనులు పూర్తి చేశామన్నారు. ప్రతి వసతి గృహంలో చేసిన రిపేరుకు ముందు ఫోటోలు మరియు తర్వాత ఫోటోలు పి పి టి ద్వార పరిశీలించారు. పనులకు సంబంధించిన ప్రతి హాస్టల్లో రూఫ్ లీకేజీ, టై లెట్స్, రన్నింగ్ వాటర్, కిటికీలు, తలుపులు, త్రాగునీటికి ఆర్ ఓ ప్లాంట్స్ అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాట్ల పై మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ ఏ హాస్టల్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు. ఎన్ని రూములు ఉన్నాయి, ఏ ఏ పనులు ఇంకా పెండింగ్ ఉన్నవి, చేసిన పనులే కాకుండా ఇంకా మిగిలిపోయిన పనులకు నిధులు మంజూరు చేయుటకు అధికారులు స్క్రూటినీ చేసి ప్రణాలికలు సిద్దం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు) సుదీర్, ట్రిని కలెక్టర్ ఉమాహారతి, డిఆర్డిఏ శ్రినివాస్, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం, బి సి సంక్షేమ అధికారి ఉపేందర్, గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి, పంచాయతి రాజ్ డిప్యూటీ ఇంజనీర్లు మాధవ రెడ్డి, శ్రినివాస్, నాగ భూషణం ,ఎస్సి, బి, సి, గిరిజన వసతి గృహాల వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి

# రూ.15.59 కోట్లు మంజూరు

**మొదటిపేజీ తరువాయి...** 1. 80 కోట్లు, తలకొండపల్లి మండలం గట్టి ఇప్పలపల్లి నుండి జూలపల్లి వరకు 2.41 కోట్లు, చింతలపల్లి పిడబ్ల్యుడి రోడ్డు నుండి మెదక్ పల్లి వరకు 1. 96 కోట్ల యాభై వేల రూపాయలు, తలకొండపల్లి నుండి రావిచేడు వరకు 1.90, కడ్తాల్ మండలం చరికొండ నుండి పల్లె చెల్క తాండ వరకు 1.18 కోట్ల 80 వేల రూపాయలు, బాలాజీ నగర్ నుండి రేకులకుంట తండా వరకు 93 లక్షల10 వేలు, ఆమనగల్లు మండలం పిడబ్ల్యుడి రోడ్డు నుండి పోలేపల్లి మీదుగా మంగళ కుంట తండా వరకు కోటి రూపాయలతో రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన వివరించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా భావించి గతంలో నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి 3.10 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ఆయన వివరించారు. నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు 500 కోట్ల రూపాయలతో ప్రణాళికలను రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. పథకాలపై ప్రతిపక్షాలు విమర్శలు మానుకోవాలి.......... పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంటే పథకాలపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం, ప్రజలను తప్పుదోవ పట్టించడం విచారకరమనీ ఎమ్మెల్యే చెప్పారు. నియోజకవర్గం లో అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అందిస్తామని ఆయన తెలిపారు. వ్యక్తిగత విమర్శలు చేసే బిజెపి నాయకుడు ఆచారి కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కిషన్ రెడ్డి, నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, యాట నరసింహ, భాస్కర్ రెడ్డి, హనుమ నాయక్, రఘు రాములు, గుర్రం కేశవులు, రమణారెడ్డి, అంజన్ రెడ్డి, బాలరాం, ఖాదర్, జగన్, ప్రభాకర్ రెడ్డి, బిచ్చు నాయక్, మంగ్లీ రాములు, మానయ్య, పర్వతాలు, వస్పుల శ్రీశైలం, రవీందర్, డేవిడ్, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, కాలే మల్లయ్య, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్, హలీం, నాసర్, జలాల్, ఫరీద్, నరసింహ, కుమార్ గౌడ్, యాదగిరి, పాండు, అంజద్ బాబా, సురేష్, రహీం, రాజశేఖర్, ప్రసాద్, జహంగీర్, అబ్దుల్ కరీం, రాగ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థలో సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్థాం

వనస్థలిపురం,మేజర్న్యూస్ః న్యాయ వ్యవస్థలో సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తామని బార్ కౌన్సిల్ ఎన్నికల్లో విద్యా వంతులైన న్యాయవాదులు, సామాజిక న్యాయం కోసం పోరాడే వ్యక్తులను గెలిపించాలని, సామాజిక విప్లవం, సామాజిక చైతన్యం విద్యా వంతుల నుంచే మొదలు కావాలని లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నర్రి స్వామి కురుమ తెలిపారు. జనగామ జిల్లా పట్టణ కేంద్రంలో జిల్లా అత్యున్నత న్యాయస్థానం జిల్లా కోర్టు ఆవరణలో లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ క్యాలెండర్ను నర్రి స్వామి, సత్తయ్యలతో కలిసి ఆవిష్కరించారు.

# విద్యార్థులకు ఇంగ్లీష్ సులువుగా అర్ధమయ్యేలా బోదించాలి : జిల్లా కలెక్టర్ గౌతం



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 28) : డిజిటల్ క్లాసులలో వచ్చే ఇంగ్లీషు విద్యార్థులకు సులువుగా అర్దమయ్యేలా ఉండేలా చూసుకోవాలని హెడ్ మాస్టర్‌కు సూచిస్తూ, పదవ తరగతి విద్యార్థులు బాగా చదువుకొని వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్డులకు మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం భోదించారు.

మంగళవారం మేడ్చెల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టరు గౌతం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ డిజిటల్ తరగతులను పరిశీలించి అందులోని ఇంగ్లీషు విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా ఉండేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ కు సూచించారు. అనంతరం పిల్లలతో ముచ్చటిస్తూ సిలబస్ పూర్తయిందా అని, ఎలా చదువుతున్నారని విద్యార్థులను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. సిలబస్‌లోని ఒక గణిత సమస్యను విద్యార్థులకిచ్చి చేయమని తెలుపగా, విద్యార్థులు సమస్యను చేసి కలెక్టరుకు చూపించారు. కలెక్టరు విద్యార్థులను అభినందించి బాగా చదువుకోవాలని సూచించారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, వంటగది, డైనింగ్ హాల్ ను తిరిగి పరిశీలించారు. అవసరమైన సలహాలను సూచనలను హెడ్ మాస్టర్ కు కలెక్టరు సూచించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్నాక్స్ అందించాలని ఆదేశించారు. ల్యాబ్ లోని పరికరాలను పరిశీలించి, వినియోగంలో లేని వాటిని రిప్లేస్ చేయించాలని సూచించారు. లైబ్రరీలో చదువుతున్న విద్యార్థులలో కొంత మంది చదువుతున్న ఇంగ్లీషు పాఠాన్నితెలుగులో చెప్పమనగా, విద్యార్థులు చదివి అర్దవంతంగా వివరించగా



కలెక్టరు సంతోషించి వారికి పెన్నులను బహుకరించారు. అనంతరం ప్రక్కనే ఉన్న అంగన్వాడీని సందర్శించి ఎంతమంది చిన్నారులున్నారని, వారి హాజరు రిజిష్టరును కలెక్టరు పరిశీలించారు. ఏవిధంగా చిన్నారులకు చదివిస్తున్నారని, వారికి అందించే భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. వెంటనే అక్కడే ఉన్న వెటర్నరీ ఆసుపత్రిని కలెక్టరు వెటర్నరి డాక్టరును వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి నూతన్ కల్ లోని పల్లె దవఖానాను కలెక్టరు తనిఖీ చేసారు. పల్లె దవఖానాను పేద ప్రజలకు ఉపయోగపడేలా ఔట్ పేషంట్స్ శాతాన్ని పెంచాలని కలెక్టరు గౌతం ఆదేశించారు. పల్లె దవఖానాను పరీలించి, పల్లె దవఖానాను పేద ప్రజలకు ఉపయోగపడేలా ప్రచారం చేసి, ఔట్ పేషంట్ శాతాన్ని పెంచాలని డాక్టరుకు సూచించారు. పల్లె దవఖానాను పరిశీలించి ప్రతిరోజు ఔట్ పేషంట్స్ ఎంత మంది వస్తారు, గ్రామంలో జనాభా ఎంత అని డాక్టరు, ఎఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. రోజుకు సుమారుగా 35 మంది ఔట్ పేషంట్స్ వస్తారని డాక్టర్ తెలుపగా, ఓపిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. దవఖానాలోని రిజిష్టర్లను కలెక్టరు పరిశీలించి తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో డిఈఓ విజయలక్ష్మి, జిల్లా వైద్య శాఖ అధికారి రఘునాథ స్వామి, జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత, ఎంఆర్ఓ శైలజ, ఎంపిడిఓ వసంత లక్ష్మి, జడ్పిసీఈఓ కాంతమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# గురుకుల విద్యార్థుల అభ్యాసంపై సమీక్ష

**: రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జెడ్ చోంగ్త్ ఒక రాత్రి బస**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,28):** కీసర మండల కేంద్రంలోని జ్యోతి బా పూలే గురుకుల పాఠశాల, కళాశాల, బాలానగర్, సనత్‌నగర్ ప్రాంతాలకు చెందిన సుమారు 1280 మంది బాలికలు, విద్యార్థులతో నడుస్తున్నాయి. విద్యార్థుల సమస్యలు, అభ్యాస విధానాలపై సమీక్ష చేయడం కోసం మంగళవారం రాత్రి రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జెడ్. చోంగ్త్ ఆకస్మిక తనికీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్త, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘునాథ స్వామి, గురుకుల కోఆర్డినేటర్ యాదయ్య గౌడ్, ప్రిన్సిపాల్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. వారు విద్యార్థులతో భోజన నాణ్యత, కర్రీలు, పెరుగు వంటి అంశాలపై మాట్లాడి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

తదుపరి చదువు విధానం, ఇష్టమైన సబ్జెక్టులు, అభిరుచులు గురించి బాలికలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి, మరింత ఉత్తమమైన వాతావరణాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. క్రిస్టినా జెడ్. చోంగ్త్, ఒక రాత్రి గురుకులంలో బస చేస్తూ, విద్యార్థుల దైనందిన జీవన విధానాన్ని పరిశీలించారు. "విద్యార్థుల అభ్యాసం, భద్రత, ఆరోగ్యం మరియు వసతుల మెరుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మీ అభ్యాసం మరియు సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుంది" అని తెలిపారు. ఆమె మాట్లాడుతూ, "విద్యార్థులకు మరింత మెరుగైన వాతావరణాన్ని అందించేందుకు అవసరమైన అన్ని చర్యలను తక్షణమే చేపడతాం. భవిష్యత్తులో విద్యార్థుల అభ్యాసం గణనీయంగా అభివృద్ధి చెందేలా నూతన విధానాలు తీసుకురాబోతున్నాం," అని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.



# జిల్లాలో అక్రమ రవాణాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

● జిల్లా ఎస్పీ కె.నారాయణ



వికారాబాద్‌జిల్లాప్రతినిది, మేజర్‌న్యూస్ (జనవరి 28)ః జిల్లాలో అక్రమ రవాణాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిపితే కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కె.నారాయణ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, పోలీస్ స్టేషన్‌లలో నమోదు అయిన కేసుల పట్ల సమీక్షా నిర్వహించి ఇదివరకు నమోదు అయినా కేసుల వివరాలను తెల్సుకొని, కేసులకు సంబంధించిన ఫైల్స్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను వెంటనే పూర్తి చేయాలని, పోలీస్ అధికారులందరు రోడ్డు ఆక్సిడెంట్‌లు, ఆత్మహత్యలు జరుగుటకు కారణాలు తెలుసుకొని వాటిని తగ్గించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నమోదు అవుతున్న పోలీస్ స్టేషన్ లలో కళ జాత బృందం అధికారులతో ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ఇసుక, గుట్కా మరియు పిడిఎస్ రైస్ అక్రమ రవాణా ను అరికట్టాలని, ప్రజలలో సిసిటివి ల పైన అవగాహన కల్పించాలని తెలిపారు. వీకెండ్ లలో డ్రంక్ – డ్రైవ్, ఓపెన్ బుజింగ్ వెహికిల్ చెకింగ్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ఈ పిట్టి కేసుల పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, అధికారులందరు కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని కేసు ల యొక్క కన్విక్షన్ శాతాన్ని పెంచాలని, మహిళా సంబందించిన కేసులకు పాల్పడే నేరస్థులపైనా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. వారి నేర చరిత్రను బట్టి వారిపైన రౌడీ షీట్ లు, పిడి ఆక్ట్ లు కూడా ఏర్పాటు కు రికార్డు ను తయారు చేసుకోవాలన్నారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్నా ప్రతి యొక్క ఫంక్షనల్ వర్టికల్ గురించి అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, పరిగి డిఎస్పి శ్రీనివాస్, తాండూర్ డిఎస్పి బాల కృష్ణ రెడ్డి, డిసిఆర్‌బి డిఎస్పి జానయ్య, జిల్లా ఇన్స్పెక్టర్‌లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న డిఎస్పిలు, సీఐలు, ఎస్ఐలు

# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

● చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 28)ః

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం చౌడాపూర్ మండల పరిధిలోని చిన్న మేఘ్యా నాయక్ తండాలో లబ్ధిదారురాలు లాలమ్మకు రూ. 58 వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని వారి ఇంటికి వెళ్లి చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేదలకు మెరుగైన వైద్యం అందుతుంది అని కష్టాలలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతగానో ఉపయోగ పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో చాకల్ పల్లి మాజీ సర్పంచ్ శేఖర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్,చాకల్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటయ్య,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము,యువనాయకులు విజయ్,పాండు, శ్రీను,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సబితా రెడ్డిని విమర్శించే హక్కు బొక్క జంగారెడ్డికి లేదు

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 28): బీఆర్ఎస్ పార్టీని సబితారెడ్డిని విమర్శించే హక్కు బొక్క జంగారెడ్డి కి లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి,నియోజకవర్గం సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహరెడ్డి,కాకి దశరథ లు విమర్శించారు. మంగళవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ..బొక్క జంగారెడ్డి అనే వ్యక్తి సబితమ్మ వేసిన భిక్ష తో బిఆర్ఎస్ పార్టీ బీఫార్మ్ పైన మా పార్టీ నాయకులు,కార్యకర్తల రెక్కల కష్టం పైన జడ్పిటిసి గా గెలిచిన విషయం మరిచిపోవద్దని అన్నారు. నువ్వు గతంలో వేరే పార్టీ నుండి జడ్పిటిసిగా పోటీ చేస్తే 500 ఓట్లు వచ్చిన మరిచి పోయినట్టున్నావు..తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే చందంగా ఉందని, బీఆర్ఎస్ హయాం లో ఏమి అభివృద్ధి జరగలేదని పేద ప్రజలకు ఏమీ పథకాలు అందలేదని విమర్శిస్తున్న జంగారెడ్డి అనే వ్యకి గత 5సంవత్సరాలు నీచేతి మీదుగానే కదా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించారుగా అడిగారు.దళిత బంధు,బీసీ బంధు నువ్వు సూచించ వ్యక్తులకు రాలేదా,సీఎంఆర్ఎఫ్ చెక్కులు,కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులు నీచేతి నుండి పంచలేదా, గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ని హయాంలో జరగలేదా ..ఆ రోజు సబితమ్మ,బిఆర్ఎస్ ప్రభుత్వం మంచిది ఈరోజు చెడు అయ్యిందా నీకు..నువ్వు ఒక రాజకీయ వ్యభిచారివి అని విమర్శించారు.అదే ఈరోజు మా బీఆర్ఎస్ పార్టీ అధికారం లోకి వచ్చి ఉంటే నువ్వే పార్టీ మారే వాడివా గుండె పైన చెయ్యి వేసుకొని చెప్పు..నూటికి నూరుశాతం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల పైన ప్రధాన ప్రతిపక్షం గా మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాం..ని అన్నారు. తటాకు చప్పుళ్లకు ఎవడు ఇక్కడ భయపడడు..నాడు మా ప్రభుత్వాన్ని,పార్టీ ని భ్రష్టు పట్టిచ్చావని కాంగ్రెస్ పార్టీని కూడ అలాగే చేస్తాడనీ లాంటి వాడిని పార్టిలోకి తీసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి మా ధన్యవాదాలు..ఇంకొకసారి మా పార్టీ ని కానీ మా నాయకురాలిని కానీ విమర్శిస్తే తస్మాత్ జాగ్రత్త బొక్క జంగారెడ్డి అని హెచ్చరిస్తున్నామని తెలిపారు.నీ లాంటి ఊసరవెల్లి రాజకీయ నాయకుడిని చూసి నిజమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధపడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పొట్టి ఆనంద్,సురసాని శేఖర్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్,మాజీ డైరెక్టర్ దేవీలాల్ నాయక్,మాజీ సర్పంచులు జంగయ్య,ప్రవీణ్ నాయక్,సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి,పార్టీ నాయకులు సురసాని సుదర్శన్ రెడ్డి,మన్నె నరేందర్ ముదిరాజ్,మంచన రాజశేఖర్ గుప్తా పాల్గొన్నారు.

## డివిజనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 28)నాలుగు మండలాల కూడలి అయిన ఆమనగల్లులో అన్ని ప్రభుత్వ డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఆమనగల్లు మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాల విభజనలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గం లోని ఆమనగల్లు ప్రాంతంలోని ఆమనగల్లు ,మాడుగుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలను రంగారెడ్డి జిల్లాలో విలీనం చేయడంతో కార్యాలయాలు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రజల సౌకర్యార్థం పాలన సౌలభ్యం కోసం ఆమనగల్లు లో ఆర్డీవో, ఎస్ టి ఓ, సబ్ రిజిస్టర్, ఆర్టిఏ, ఎసిపి కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మా నయ్య, జగన్, ఖాదర్ ఖాద్రి, సురేష్ , అలీమ్, రహీం, రాజశేఖర్, ప్రసాద్, రంగయ్య ,మహేష్, జహంగీర్, పర్వతాలు, సురేష్ నాయక్, అబ్దుల్ కరీం, పంతు, అరుణ్ ఖలీం, బాబా తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : సీఐ భూపాల్ శ్రీధర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 28)ః యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. ఏబీవీపీ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన క్రీడపోటీలు మంగళవారం ముగిశాయి. ఈ ముగింపు పోటీలకు సీఐ పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.... యువత భావితరాలకు స్ఫూర్తిగా స్పష్టతతో కూడిన జీవితాన్ని ప్రారంభించాలన్నారు. మత్తుకు బానిసై జీవితాలను చెత్తాకాగితాల్లోకి మార్చుకోవద్దన్నారు. ఆటతో, పాటతో జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. మైదానంలో ఓడడం, గెలవడం సహజమని, రెండింటిని శరీరంతో స్వీకరించాలన్నారు. ఏదైన నవ్వుతు ఆస్వాదించాలన్నారు. యువతను ఒకేతాటిపైకి తీసుకొచ్చిన ఏబీవీపీ అధ్యక్షులు శ్రీశైలం, సూర్యప్రకాశ్, సభ్యులను సీఐ అభినందించారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్, గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నితీష్‌రెడ్డి, మహిళా కన్వీనర్ ప్రవళిక, సంధ్య, పావని, వెంకటేష్, ఆకాష్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ తోటే పేదల అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి...

ఆడబిడ్డల కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపేందుకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం కింద లక్ష116 రూపాయలను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుంది అని అన్నారు. పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు సీఎంఆర్ఎఫ్ పథకంతో పార్టీ అండగా ఉంటుందన్నారు. మహిళలకు ఆసరాగా ఉండేందుకు దీపం పథకం కింద మండలంలోని 18 పంచాయతీలలో మహిళలకు 2883 గ్యాస్ కనెక్షన్ల మంజూరి పత్రాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, రాష్ట్ర సెక్రెటరీ నరసింహారెడ్డి, కోటిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శశికాంత్, మండల పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, మాధవ్, రామచంద్రారెడ్డి, మహేశ్వర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, విజయలక్ష్మి,శివానందం, శ్రీనివాస్, వెంకట్రాంరెడ్డి,బందెయ్య,రామ్ రెడ్డి, రమేష్ రాథోడ్, నరసింహారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు



కందుకూరు, మేజర్ న్యూస్( జనవరి 28): వెయ్యి గొంతులు లక్ష డప్పుల పిలుపుమేరకు మందకృష్ణ మాదిగ రాకతో రావు గళ్ళ బాబు జిల్లా అధ్యక్షులు పిలుపుమేరకు మహేశ్వరంలో జరిగే సభకు కందుకూరు మండలం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు, అభిమానులు భారీ ర్యాలీతో బయలుదేరి వెళ్లారు.లక్షల గొంతులకు సహకరించిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కందుకూరు మండలం అధ్యక్షుడు మల్లెపల్లి కృష్ణ మాదిగ, ఎంఎస్ఎఫ్ గానుగుపేట జంగయ్య మాదిగ, కందుకూర్ మండల ఇన్చార్జులు సీనియర్ నాయకులు చిర్ర సాయిలు, మంద సాయిలు,మస్కు బాబు, మంద పాండు,జి. బిక్షపతి, తాండ్ర దేవేందర్, మంద నరసింహ, పెద్ద రామయ్య, జబ్బార్ గూడ పాండు, అందుగుల రాజు, మాజీ ఎంపిటిసిలు సర్పంచులు, వార్డు సభ్యులు, ఉన్నారు.లక్షల గొంతులకు సహకరించిన వారందరికి ధన్యవాదాలు.

## బీజేఎంసీలో మాంసాల వ్యర్థాల తొలగింపు బహిరంగ వేలం

### వేలంపాటలో దక్కించుకున్న ఎమ్మెస్ మెరైన్ ఫుడ్స్ అండ్ సీడ్ సంస్థ




గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 28) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మాంసాల వ్యర్థాలను తొలగించేందుకు బహిరంగ వేలాన్ని ఏర్పాటు చేసి పారిశుద్ధ్యానికి ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నామని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని కార్యాలయంలో వేలంపాటను నిర్వహించారు. ఈ వేలంపాటలో ఎమ్మెస్ మెరైన్ ఫుడ్స్ అండ్ ఫీడ్ సంస్థ వారు ఫిబ్రవరి 2025 నుంచి జనవరి 2028 వరకు ప్రతి సంవత్సరం రూ. 1.19 లక్షలకు దక్కించుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో మాంసాల వ్యర్థాల తొలగింపుచర్యలు చేపడుతున్నట్లు వివరించారు. అందులో భాగంగా వేలంపాటను నిర్వహించి ప్రక్రియను పూర్తి చేశామన్నారు. కార్పోరేషన్ పారిశుద్ధ్యానికి ప్రత్యేకంగా చర్యలు చేపట్టడంలో భాగంగా ఈ వేలంపాటను నిర్వహించామన్నారు. ఈ మేరకు వ్యాపారులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఈ.మంజులత, డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జీ.వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో సత్తా చాటిన పి.అభిషేక్




గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 28) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ ప్రాంతానికి చెందిన పి.అభిషేక్ చిన్ననాటి నుంచి వివేకానంద పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుల ప్రోత్సాహలంతో కరాటే మాస్టర్ దయానంద్ కుమార్, జీ.సుధాకర్ శిక్షణ కారణంగా గచ్చిబౌలీ స్టేడియంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ కరాటే పోటీలో మూడవ స్థానాన్ని దక్కించుకున్నారు. అభిషేక్ ఈ పోటీలో మూడవ స్థానం దక్కించుకోవడంతో ఆయనకు పలువురు రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ ప్రత్యేక అధికారిగా బి శ్రీనివాస్ బాధ్యతలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 28): జల్ పల్లి మున్సి పాలిటీ ప్రత్యేక అధికారిగా బి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈనెల 26న పాలకవర్గం పదవి కాలం ముగియడంతో బి శ్రీనివాస్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి వెంకటరామ్ పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ ప్రధాన సమస్యలపై దృష్టి సారించి, అభివృద్ధి పథంలో ముందుండేలా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మోయిజుద్దీన్, ఆర్ ఓ జ్యోతి రెడ్డి,డి ఈ ఇస్రాత్ ఆయేషా, భానుచందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రజాసేవ కల్పించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు...

### మాజీ కార్పొరేటర్ బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి



మాజీ కార్పొరేటర్ శారద ఈశ్వర్ రెడ్డి సన్మానిస్తున్న బ్యాడ్మింటన్ క్రీడాకారులు

మేడిపల్లి మేజర్ న్యూస్ జనవరి 28: తనను ఆదరించి కార్పొరేటర్ గా గెలిపించి అండదండలందించిన 3వ డివిజన్ ప్రజలందరికీ ఎల్లప్పుడు రుణపడి ఉంటానని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బైటింటి శారద ఈశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కార్పొరేటర్ ఐదేళ్ల పదవీ కాలం విజయవంతంగా పూర్తి చేసిన బి. శారద ఈశ్వర్ రెడ్డిని స్థానిక బ్యాడ్మింటన్ క్రీడాకారులు, సత్యనారాయణపురం కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శారద ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పదవీ ఉన్నా, లేకున్నా డివిజన్ ప్రజలకు ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ అవరసమైన సహాయ, సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. తనపై అపార నమ్మకంతో కార్పొరేటర్ పదవిలో సేవ చేసే భాగ్యం కల్పించిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన పదవీ కాలంలో డివిజన్ అభివృద్ధికి తన వంతు కృషి చేసిన సంతృప్తి ఉందని అన్నారు. ఈ సందర్భంగా బ్యాండ్మింటన్ సభ్యులు జ్ఞాపికను అందజేసి శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఎల్ఎన్ రెడ్డి, రంగా రెడ్డి, త్యాడం భాస్కర్, మహేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, డాక్టర్ రవి, కుమార స్వామి, చంద్రశేఖర్ రెడ్డి, చందు,సత్యనారాయణపురం కాలని వాసులు శశిధర్ రెడ్డి, ధీరజ్ రెడ్డి, ముత్యంరెడ్డి, గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, జంగారెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాజీ కార్పొరేటర్ శారద ఈశ్వర్ రెడ్డిని
సన్మానిస్తున్న సత్తనాపురం కాలనీవాసులు

# ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బనీదిగా నిర్వహించాలి

- జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్న్యూస్ (జనవరి 28)ః
ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బనీదిగా నిర్వహించాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వికారాబాద్ లో నిర్వహించిన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ విధానం పైన ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్స్ కు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జనరల్ లో 38, ఒకేషనల్ లో 10ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. జనరల్ ద్వితీయ సంవత్సరంలో 3782 మంది సైన్స్ విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులలో మొదటి సంవత్సరంలో 797 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 1336 మంది ప్రాక్టికల్ ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఎథిక్స్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జనవరి 29 వ తేదీన, ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జనవరి 30న ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలు జనవరి 31 న, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 1 సైన్స్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 3 వ తేది నుండి జనరల్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఒకేషనల్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 3 తేదీ నుండి నిర్వహించబడతాయని అన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 22 వరకు నిర్వహిస్తామని అన్నారు. ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో కంప్యూటర్, ప్రింటర్, సీ సీ కెమెరాలతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు రెండు సెషన్ల లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు బ్యాచ్ల వారీగా, సబ్జెక్టుల వారీగా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్స్, ప్రాక్టికల్ టైమ్ టేబుల్ వారు చదువుతున్న కళాశాల ప్రిన్సిపాళ్ళ దగ్గర నుండి పొందవచ్చునని అన్నారు.ప్రాక్టికల్ పరీక్షల సమయంలో విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం ఒక గంట ముందు చేరు కునేలా విద్యార్థులకు వారి తల్లి దండ్రులు సహకరించాలని అన్నారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ తగిన ఏర్పాట్లు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# యుపిఎస్ కొత్త పెన్షన్ విధానన్ని
# ఉపాధ్యాయులకు శాపంగా మారింది

- యుపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి
- డిప్యూటీ తాసిల్దార్ లలితకు విన్నపించిన పిఆర్టియు నాయకులు, తాండూర్ శాఖ అధ్యక్షులు జొన్నల వినోద్ కుమార్

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 28)ః ఏకీకృత పెన్షన్ పథకాన్ని(యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్-యూపీఎస్) అమలు చేస్తున్నట్లు భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఇందుకు సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖ శనివారం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం.. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి యూపీఎస్ అమల్లోకి వస్తుంది. జాతీయ పెన్షన్ వ్యవస్థ(ఎన్పీఎ?స) పరిధిలోకి వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇది వర్తిస్తుంది. ఎన్పీఎ?సకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ ఉద్యోగులు యూపీఎ?సను ఎంచుకోవచ్చిక. పాత పెన్షన్ పథకం(ఓపీఎస్), ఎన్పీఎ?స ఫీచర్ల సమ్మేళనం ద్వారా కేంద్రం గత ఏడాది యూపీఎ?సను ప్రవేశపెట్టింది. ఓపీఎస్ తరహాలోనే యూపీఎస్ కూడా పదవీ విరమణ అనంతరం గ్యారెంటీ పెన్షన్ ఆఫర్ చేస్తుంది. పదవీ విరమణకు ముందు 12 నెలల్లో పొందిన కనీస వేతనం(బేసిక్ పే) సగటులో 50 శాతం పెన్షన్గా లభిస్తుంది. దీనిని రద్దు చేయాలని తాండూర్ పిఆర్టియు శాఖ మండల అధ్యక్షులు జొన్నల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో తాండూర్ తాసిల్దార్ కార్యాలయంలో ఉప తాసిల్దార్ లలిత వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా పిఆర్టియు మండల నాయకులు జొన్నల వినోద్ కుమార్ మాట్లాడుతూ పి.ఆర్.టి.యు.టి.ఎస్ తాండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో 1.4.2025 నుంచి కేంద్రం ప్రభుత్వం యూపీస్ ( ఏకీకృత పెన్షన్ స్కిం) అనే కొత్త పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెడుతుంది. దాని వల్ల ఉపాధ్యాయ,ఉద్యోగుల ఎలాంటి ప్రయోజనం లేదన్నారు ,ఇప్పటికే సీపీస్ పెన్షన్ విధానం వల్ల రాష్ట్రంలో రెండు




లక్షల పైగా ఉపాధ్యాయ,ఉద్యోగులకు పెను శాపంగా మారిందన్నారు.ఆ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజా ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం సీపీస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వికారాబాద్ జిల్లా తాండూరు మండల శాఖ డిమాండ్ చేస్తూ తాండూర్ డిప్యూటీ తాసిల్దార్ లలిత కు వినతిపత్రం ఇస్తూ, పి ఆర్ టి యు డైరీ ని ఆవిష్కరించి అందించారుఅదే విధంగా తాండూరు ఏ టి ఓ వెంకట రమణ కు వినతి పత్రం మరియు డైరీ అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల విద్యాధికారి వెంకటయ్య తాండూరు మండల పిఆర్టియు ప్రధాన కార్యదర్శి పట్లోల్ల పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ మాకు ఇప్పటికె సీపీస్ విధానం వల్ల ఉపాధ్యాయులకు పదవీ విరమణ తరవాత ఎలాంటి పెన్షన్ సౌకర్యం లేక ఎన్నో కుటుంబాలు చాలా మానసిక ఆందోళనలోఉన్నారనీ పేర్కొన్నారు కార్యక్రమం లో రాష్ట్ర పత్రిక సంపాదకులు జయపాల్ రెడ్డి మండల బాధ్యులు ప్రభు, హుస్సేన్,రమేష్,భాను ప్రకాష్ ,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## కమిషనర్ త్రిలేశ్వర్ రావుకి శుభాకాంక్షలు



మేడిపల్లి మేజర్ న్యూస్ జనవరి 28: పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కమిషనర్ త్రిలేశ్వర్ రావుకి ఇటీవల ఉత్తమ కమిషనర్గా ఎంపికైన సందర్భంగా మాజీ కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోడిగె కృష్ణ గౌడ్,యాసారం మహేష్ బద్దం అంజి రెడ్డి,పీసర్ల సత్తిరెడ్డి,సతీష్, కొమిరి మధు,పల్సం బిక్షపతి గౌడ్,శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్రైమాసిక పన్ను చెల్లించాలి

- పన్ను చెల్లించేందుకు ఈ నెల 31న చివరి తేది
- జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 28)ః జిల్లాలో త్రైమాసిక పన్ను చెల్లింపు వాహనాలకు చివరి తేది ఈ నెల 31న ముగుస్తుందని జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. మన జిల్లాలో సుమారుగా 5000 పైగా వాహనాల యొక్క పన్ను బకాయిలు దాదాపు 2 కోట్ల రూపాయలు ట్రాకార్స్ ట్రావెల్స్ హర్వేస్టేర్స్ భారీ వాహనాలు, మధ్య, చిన్న వాహనాలు, బోర్ బండ్ల వాహనాలు, గ్రామ పంచాయతీ మరియు మున్సిపల్ వాహనాలు, స్కూల్ బస్సుస్, సీసీ బస్స్, ట్రావెల్స్ కలవని వాహనదారులు తమ రవాణా వాహనాల యొక్క త్రైమాసిక పన్నును ఈ నెల 31 లోపు మీసేవలో గానీ ఆన్లైన్లో గానీ చెల్లించాలన్నారు. గడువులోపు చెల్లించని వాహనాలకు అపరాధ రుసుము 200 శాతం చెల్లించవలసి వస్తుందన్నారు. అలాగే జిల్లా రవాణా శాఖ అధికారి ప్రతి ఒక్క వాహనదారులను తమ వాహనాన్ని వారి మొబైల్ నెంబర్కి లింక్ చేసుకోవాలన్నారు. తద్వారా వాహనానికి సంబంధించిన సమాచారం లైసెన్స్ రెన్యువల్ పిట్నిస్స్ రెన్యువల్, టాక్స్ పేమెంట్స్, మొదలగు సమాచారం మొబైల్ ఫోన్ అలర్ట్ గా పొందవచ్చు అని తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందజేసిన
## తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూరు రూరల్ మేజర్ న్యూస్ ( జనవరి 28)ః తాండూరు నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఆపది వచ్చిన నేనున్నాను అంటూ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అభయమ్మ అందిస్తున్నారు. తాండూరు నియోజకవర్గం తాండూరు మండలానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతూ ఎం రవికుమార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుటుంబానికి ఎమ్మెల్యే మనోహర్రెడ్డి సీఎంఆర్ఎఫ్ ఎల్వోసి అందజేశారు. తాండూరు ప్రాంతానికి చెందిన ఎం.రవికుమార్ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన వైద్యం నిమిత్తం సీఎంఆర్ఎఫ్ కింద రూ.2లక్షల 50వేల ఎల్వోసీని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగప్ప తదితరులున్నారు.

# బడంగ్‌పేట్ కార్పొరేషన్ ఐదేళ్లలో 450 కోట్లతో అభివృద్ధి చేశాం :ఇబ్రహీం శేఖర్

▶▶ చేతనైనంత వరకు ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధికి కృషి చేస్తా... శేఖర్ ▶▶ ఆర్థిక సమానత్వం చేయడానికి,అసమానతుల ను తొలగించడానికి విద్య ఒకటే.. ▶▶ పార్టీలకఅతీతంగా పాఠశాల్లో సమస్యలను తీర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

▶▶ బడంగ్పేట్ మాజీ డిప్యూటీ మేయర్ బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇబ్రహీం శేఖర్



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 28): ఎల్ఆర్ఎస్, జనరల్ ఫండ్, హెచ్ఎండిఏ శాఖల నుండి 450 కోట్ల నిధులతో ఐదు సంవత్సరాలలో బడంగ్పేట్ కార్పొరేషన్ నందు అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇబ్రహం శేఖర్ అన్నారు. మహేశ్వరం నియోజ కవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇబ్రహీం శేఖర్ తన నివాసంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 2021 నుండి ప్రజా సమస్యల పై ప్రజా నాయకునిగా బాలపూర్ గ్రామస్తులు ఎన్నుకోవడం జరిగిందని పేర్కొన్నారు. సదరు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్లో రిజర్వేషన్లు అంబేద్కర్ ఆశీస్సులతో కార్పొరేటర్గా ఎన్నికైను అన్నారు. కార్పొరేషన్ మేయర్ బాలాపూర్ గ్రామస్తులు మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సహకారంతో డిప్యూటీ మేయర్ గా ఎన్నికయ్యారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన ఆశయాలు ముందుకు తీసుకుపోవడమే తన లక్ష్యమని ఆయన అన్నారు. ముఖ్యంగా బాలాపూర్ గ్రామ ప్రజలకు తాను రుణపడి ఎల్లవేళ ఉంటానని తన జీవితాంతం వారికి సేవ చేసేందుకు తాను కృషి చేస్తానని శేఖర్ అన్నారు. కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ గా ఎన్నికయ్యేందుకు సహకరించి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. బడుగు బలహీన వర్గాలు ఉన్నత స్థానంలో నిలవాలంటే విద్య చాలా ముఖ్యమని పేర్కొన్నారు. కార్పొరేషన్ మేయర్ గాని నాతోటి కార్పొరేటర్లు గాని పార్టీలకతీతంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు లోకల్ బాడీ నుండి నిధులు కేటాయిస్తాం. కానీ ఎన్ని ప్రభుత్వాలు మరిన బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాలు పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో విద్యను కొనసాగిస్తున్న ఆ విద్యార్థులకు పాఠశాలలోనున్న సమస్యలు పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినట్లు ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధికి సంవత్సరానికి ఒక కోటి రూపాయల నిధులు కేటాయించడం ఆనవాయితీగా రావాలన్నారు. ఇబ్రహీం శేఖర్ కొచ్చిన ఆదాయంలో కెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో దాదాపు పుస్తకాలు, టీచర్లకు వేతనం విద్యార్థులకు టాయిలెట్స్ నా చేతనైనంత సాయం చేస్తూ వస్తున్నాను అని చెప్పారు. బాలపూరు గ్రామస్తులతో పాటు ప్రభుత్వ పాఠశాలలోనీ విద్య గురించి భవిష్యత్తులో కూడ నా సేవలు అందుతాయని అన్నారు. ప్రజలు కట్టే పన్నులతో నడుస్తున్న ప్రభుత్వాలు కనీసం పాఠశాలలను పట్టించుకోవాలని పాఠశాలల అభివృద్దే ప్రభుత్వ అభివృద్ధి అని భవిష్యత్తు అభివృద్ధిని ఆయన ఆకాంక్షించారు. అధికారంలో ఉన్న లేకపోయినా నా సేవలు బాలాపూర్ ప్రజలకు అందుతాయని అన్నారు. డిప్యూటీ మేయర్ గా ఉన్నప్పుడు ఐదుగురు కమిషనర్లు పనిచేశారని వారందరికీ తన కృతజ్ఞతలు అందజేస్తున్నానని వారి సేవలు అపూర్వం అమోఘం అని నాతోటి ప్రజా ప్రతినిధులకు ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. కార్పొరేషన్ దాదాపు అభివృద్ధి దశలోనే కొనసాగుతుందని తెలుపుతూ తన పదవీకాలం ముగిసిన ప్రజలలో ఉంటానని బడంగ్పేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇబ్రహీం శేఖర్ అన్నారు.

# రీసైక్లింగ్ ఛాంపియన్ షిప్‌లో మోడల్ స్కూల్‌కు ద్వితీయ బహుమతి




కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 28):వావ్ ఇంటర్ స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్ షిప్ లో నేదునూరు.మోడల్ స్కూల్ మరియు కళాశాల నేదునూరుకు ద్వితీయ బహుమతి అందుకున్నారు.ఐటీసీ వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ కార్యక్రమం ద్వార మూలాధార విభజన మరియు రీసైక్లింగ్ యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించి వారిని ప్రోత్సహిస్తున్నారు. ఐటీసీ వారు వావ్ కార్యక్రమం ద్వారా నిర్వహించే ఇంటర్ స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్షిప్ లో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి రావడం గర్వించదగ్గ విషయం. వావ్ సంస్థ వారు ఇచ్చిన ప్రోత్సాహంతో అవగాహనతో ఇంట్లో ఉండే వేస్ట్ పేపర్, పాఠశాలలో ఉండే వేస్ట్ పేపర్ ను నిర్లక్ష్యంగా పార వేయకుండా సేకరించి పున: ఉపయోగం ద్వార భూతాపాన్ని తగ్గించడంలో నేదునూరు మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రేరణ పొంది, వారు సేకరించిన వేస్ట్ పేపర్స్ ను వావ్ సంస్థకు చేరవేసినందుకు ఆ సంస్థ వారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలలను, విద్యార్థులను ఈరోజు రవీంద్ర భారతి లో నిర్వహించిన కార్యక్రమంలో సత్కరించారు. పాఠశాల తరఫున ప్రిన్సిపాల్ విష్ణు ప్రియ ఆబహుమతిని అందుకున్నారు. వ్యక్తిగత విభాగంలో రాష్ట్రంలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం పొందిన పాఠశాల విద్యార్థి ఆనెగౌని దిలీప్ కుమార్ ను( 9వ తరగతి ) కూడ సత్కరించారు .ఉత్తమ ప్రతిభ కనబరచడంలో ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు, ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులందరికీ పాఠశాల ప్రిన్సిపల్ విష్ణు ప్రియ అభినందనలు తెలిపారు.

# సీపీఎస్‌ను అమలు చేయండి - దంత వైద్య కళాశాల వైద్యుల వినతి



రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (జనవరి 28): తెలంగాణ రాష్ట్రంలో ఒకే దంత వైద్యకళాశాల ఉండటం మూలంగా సిబ్బందికి ప్రమోషన్లు సరిగా రావడం లేదని, కనీసం వైద్యులకు క్యారీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సీపీఎస్ ) అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డాక్టర్ నరేంద్ర కుమార్, అకాడమిక్ డీఎంఈ డాక్టర్ శివరామ్ ప్రసాద్ ను కలసి వైద్య బృందం వినతి పత్రం అందించారు. మంగళవారం ఉస్మానియా దంత కళాశాల ఆర్ఎంఓ డాక్టర్ దయానందం ఆధ్వర్యంలో వైద్యులు రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డాక్టర్ నరేంద్ర కుమార్, అకాడమిక్ డీఎంఈ డాక్టర్ శివరామ్ ప్రసాద్‌ను కలసి పుష్పగుచ్ఛాన్ని అందించి అబినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా దంత కళాశాల సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకు వచ్చారు. సరైన సమయంలో ప్రమోషన్లు రాకపోవండతో సీపీఎస్ అమలు చేసినట్లయితే ప్రమోషన్ వచ్చే సమయంలో సర్వీసుకు తగ్గట్లుగా పేగ్రేడ్ అందుకున్న వారవుతామని కోరారు. ఇందుకు డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారి శివరామ్ ప్రసాద్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చందులాల్, ప్రసాద్, రమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రుద్ర సహిత శత చండి యాగములో ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 28): రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం దాసర్లపల్లిలో శ్రీమాత వేద విజ్ఞాన పరిషత్ కీర్తిశేషులు జనార్ధన శర్మ వ్యవసాయ క్షేత్రంలో బ్రహ్మశ్రీ వేద పండితులు రేవల్లి రాజు శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రుద్ర సహిత శత చండీయాగంకు మంగళవారం చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, మహేశ్వర అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి తేరటి లక్ష్మణ్ ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు జిట్టా రాజేందర్ రెడ్డి, మంద జ్యోతి పాండు, పున్న బిక్షపతి, మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఎగ్గిడి సత్తయ్య, నల్ల బోలు నరసింహారెడ్డి, అంబటి యాదగిరి, చిలుకల రఘునందన్, కుమార్, సురేష్, శ్రీనివాస్, మల్లేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి : డీఈవో సుశీందర్‌రావు




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 28)ః ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని డీఈవో సుశీందర్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో చేవెళ్ల డివిజన్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు సర్వీస్ రూల్స్, ఇన్‌కాం ట్యాక్స్‌పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యానందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాఠశాలల బలోపేతం చేసే బాధ్యత ప్రధానోపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా విద్యపైనే దృష్టిసారించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు సాధిస్తారని సూచించారు. ఇన్‌కం ట్యాక్స్, ఐటీ ఎక్స్‌ఫార్ట్ రూల్స్‌పై రవికుమార్, సర్వీస్ అంశాలపై రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నర్సింహ్మా, విద్యార్థులు ఒత్తిడిపై ప్రధానోపాధ్యాయులు డా.శ్రీధర్ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు ఖానాపురం వెంకటయ్య, జయసింహారెడ్డి, చేవెళ్ల ఎంఈవో పురన్‌దాస్, ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిదర్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్‌రెడ్డి, మొయినాబాద్, షాబాద్ ఎంఈవోలు తదితరులు ఉన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

డాక్టర్ ఎండి.బషీర్ కేంద్ర ప్రభుత్వ యూపీఎస్ పత్రాలు దహనం



కందుకూరు, మేజర్ న్యూస్ పాత (జనవరి 28):పాత పెన్షన్ విధానాన్ని పునఃరుద్ధరించాలని కొత్త, పాత పెన్షన్ ఉద్యోగఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. తెలంగాణా కంట్రీ బ్యూటరీ పెన్షన్ యూనియన్‌ఆధ్వర్యంలో మండలంలోని నేదునూరు ప్రభుత్వ పాటశాలలో మంగళవారం భోజన విరామ సమయంలో ఇటీవలకేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 నుండి అమలు చేయబోతున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌మాకు వద్దు అంటూ సీపీఎస్ పత్రులనిసంఘ జిల్లా కోశాధికారి డాక్టర్.ఎండిబషీర్ ఆధ్వర్యంలో యూపీఎస్, సీపీఎస్ ప్రతులని దగ్దంచేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగాఎండి. బషీర్ మాట్లాడుతూ... నూతన పెన్షన్ విధానంవలన సుమారుగా 30 సంవత్సరాలు ఉద్యోగం చేసిన,ఉద్యోగుల జీవితాలకి, భద్రత లేదని, పూర్తిపెట్టుబడి విధానమని అన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పునర్ ఆలోచించి పాత పెన్షన్ ని పునఃరుద్దించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ,ఎండి అబ్దుల్లా, శ్రీవాణి, శ్రీశైలం, విజయమోహన్‌రెడ్డి, సురేష్, ఫ్లోరి, శాంతకుమారి, కృష్ణ, కరుణాకర్‌వెంకటేష్, హసనోద్దీన్, కొత్త, పాత పెన్షన్ ఉద్యోగం. ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణమే మన లక్ష్యం

- జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా
- జిల్లా రోడ్డు భద్రతపై కీలక సమావేశం
- ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 28): సురక్షిత ప్రయాణమే మన లక్ష్యం నినాదంతో జిల్లా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, ఐఏఎస్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రోడ్లు మరియు భవనాల శాఖ అధికారి వై.శ్రీనివాస మూర్తి, జిల్లా రవాణా అధికారి యం.రఘునందన్ గౌడ్, ట్రాఫిక్ అదనపు డిసిపి, ఏసిపి సైబరాబాద్, కూకట్పల్లి, మేడ్చల్ ప్రాంతాల మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో రహదార్లపై జరుగుతున్న ప్రమాదాలను తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చ జరిగింది. ప్రమాద ప్రదేశాలను గుర్తించి, అక్కడ తగిన మార్పులు చేపట్టాలని, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయాన్ని మెరుగుపరచాలని అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అధికారులను ఆదేశించారు.

**కీలక చర్చా అంశాలు:** ప్రమాద ప్రాంతాల పరిశీలన: ప్రమాదాలకు కారణమైన రహదారుల డిజైన్‌లో మార్పులు చేయడం.

**ట్రాఫిక్ నియంత్రణ:** అదనపు సిగ్నల్స్ ఏర్పాటు, రోడ్డు సురక్షితతకు అవసరమైన చర్యలు తీసుకోవడం. ప్రజా చైతన్యం: రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం. జనవరి నెలను రోడ్డు భద్రత మాసోత్సవంగా నిర్వహించి, ప్రజలలో చైతన్యం పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమె పేర్కొన్నారు. అధికారుల సమన్వయంతో త్వరితగతిన ఈ చర్యలు అమలు చేయాలని, రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి జిల్లాను ప్రమాద రహితంగా మార్చే దిశగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశం ద్వారా తీసుకున్న నిర్ణయాలు, చర్యలు జిల్లాలో రోడ్డు భద్రతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అధికారులందరూ అభిప్రాయపడ్డారు.

# బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో ధనిక రాష్ట్రాన్ని కాస్తా అప్పుల రాష్ట్రంగా చేశారు తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదు

– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె రాజేష్

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 28) : పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో ధనిక రాష్ట్రాన్ని కాస్త అప్పుల రాష్ట్రంగా చేశారు తప్ప ప్రజలకు ఒరగపెబెట్టింది ఏమి లేదని ఘట్‌కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేష్ మండిపడ్డారు. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజేష్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన 14 నెలలలో ఎన్నికలలో ఇచ్చిన హామిల మేరకు దశల వారిగా అమలు చేస్తూ వస్తుందని గుర్తు చేశారు. ఇది చూసి ఓర్వలేని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ వస్తున్నారని, వీటిని తిప్పి కొట్టడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేవిధంగా కృషి చేయాలని సూచించారు. బీఆర్ఎస్ పాలనలో రైతు బంధు పేరుతో భూస్వాములకు మేలు చేశారు తప్ప ప్రజలకు చేసింది ఏమిలేదని, ప్రజా పాలనలో సాగు చేసే భూములకు మాత్రమే ఇస్తున్నారని, బీఆర్ఎస్ పాలనలో ఇదొక్కటే కాకుండా దళిత బంధు, బిసి బంధు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు కేవలం పార్టీ కార్యకర్తలకే ఇచ్చుకున్నారని ఆరోపించారు. ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృడసంకల్పంతో ముందుకు సాగుతున్నారని, రేషన్ కార్డులకు నిరంతరాయంగా దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని, నాడు కాంగ్రెస్ పాలనలోనే పేదలకు ఇండ్లు వచ్చాయి, మళ్ళి కాంగ్రెస్ ప్రజా పాలనలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు




విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కర్రె రాజేష్.

ఇవ్వనున్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తున్నామని పదేళ్ళు ప్రజలను మబ్బపెట్టిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో హడావిడిగా స్థానికులకు కాకుండా స్థానికేతరులకు ఇస్తున్న మండలంలోని ఏ ఒక్క నాయకుడు కావాలని ప్రశ్నించలేరని అన్నారు. ప్రజలు ఎవరు ఆంధోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పూలకంటి భాస్కర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు భోజిరెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షురాలు మాధవి రాజు, నాయకులు పోలగోని లక్ష్మణ్ గౌడ్, పోలగోని సహదేవ్ గౌడ్, వినోద్, నరేష్ గౌడ్, భాస్కర్ రెడ్డి, లక్ష్మీ, లక్ష్మీ బాయి, పద్మ, జాఫర్ హుస్సేన్, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# మహోన్నత శక్తి పుస్తకావిష్కరణ

- ఘనంగా శ్రీకామిడి వీరారెడ్డి 22వ వర్ధంతి
- వీరారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి : ఈటల జమున



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం.

షామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 28): మూడుచింతలపల్లి గ్రామంలో కామిడి వీరారెడ్డి 22వ వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించడంతో పాటు, వీరారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కామిడి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళాశాల చైర్మన్ కామిడి మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేశవరం శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళాశాలలో మహోన్నత శక్తి శ్రీ కామిడి వీరారెడ్డి జీవిత చరిత్ర పుస్తకాన్ని ముఖ్య అతిథి ఈటల జమున చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈటల జమున మాట్లాడుతూ, కామిడి వీరారెడ్డి చేసిన సేవలు గ్రామాభివృద్ధికి మార్గదర్శకమని, ఆయన ఆదర్శాలను పాటించాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. సామాజిక సేవల ప్రాధాన్యతను గుర్తు చేస్తూ వీరారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి అని పిలుపునిచ్చారు. పుస్తక రచయిత సిద్దగోని సుదర్శన్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణా రెడ్డి, మాజీ సర్పంచ్ జాం రవి, వంగ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగరాజు, ర్యాకల రాజేంద్ర ప్రసాద్ గౌడ్, మురళి గౌడ్, చెక్కల నర్సింలు, వైద్యులు సర్ప రాజ్ ఖాన్, దివ్య రెడ్డి, వేణుగోపాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పుస్తకావిష్కరణ అనంతరం కామిడి వీరారెడ్డి సేవలను గుర్తుచేసి, సమాజానికి, గ్రామాభివృద్ధికి ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని నాయకులు కొనియాడారు. గ్రామస్థులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఈ కార్యక్రమం విజయవంతమైంది.




శ్రీకామిడి వీరారెడ్డి 22వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం



గణతంత్ర వేడుకల్లో భాగంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు చేతుల మీదుగా ఉత్తమ మెడికల్ ఆఫీసర్ మెరిటోరియస్ అవార్డు అందుకున్న దమ్మాయిగూడ ఓల్డ్ విలేజ్ బస్తి దావఖాన డాక్టర్ సాయి ఆకాంక్షను నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించ్చారు. బస్తి దవాఖానలో ఉంటు ప్రజలందరికి చిన్న వయస్సులో వైద్యురాలు సాయి ఆకాంక్ష ఎంతో సేవలు చేస్తుందని అభినందించ్చారు. మేడ్చల్ జిల్లాలోని 140 బస్తీ దవాఖానలో ఉత్తమ అవార్డు రావడం చాలా సంతోషమని మరింతగా పేదలకు సేవలను అందించి ఉన్నతంగా ఎదగాలని మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ చంద్రారెడ్డి గారు మరియు మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి జ్యోతి నర్సయ్య పాల్గొన్నారు...... కీసర, మేజర్ న్యూస్:

# పాత పెన్షన్‌ను అమలు చేయాలి

- టీజీసీపీఎస్ఈయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతికుమార్




కొడంగల్, జనవరి 28 (మేజర్‌న్యూస్): సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (టీజీసీపీఎస్ఈయు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతికుమార్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి తెలంగాణ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసేంత వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపినాథ్, యేసురత్నం, కేసీ.వెంకటేశ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా క్షేత్రంలో ఉన్నప్పుడే నాయకులకు గుర్తింపు

మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 28): పదవి ఉన్నా లేకున్న ప్రజా క్షేత్రంలో ఉన్నప్పుడే నాయకులకు గుర్తింపు ఉంటుందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో పదవి కాలం ముగిసిన బీఆర్ఎస్ పార్టీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, సహకార సంఘం డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్, బండారి అంజనేయులుగౌడ్, బండారి వసంత శ్రీనివాస్‌గౌడ్, కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి, హేమలత గోపాల్‌రెడ్డి, జహంగీర్, బేతాల నర్సింగ్‌రావు, కోఆప్షన్‌సభ్యులు పల్లె అరుణ, బొట్టు కృపానిధి, శౌకత్‌మియా, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, నాయకులు ప్రేమలత, విమల, శేఖర్, బాబురావు, పల్లె విజయ్‌గౌడ్, యాదిరెడ్డి, సంజయ్, సలీం మల్లారెడ్డిని కలిశారు. పదవి కాలం ముగిసిన వైస్ చైర్మన్, కౌన్సిలర్‌లను మల్లారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజా సంక్షేమం కొరకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని, అభివృద్ధి పనుల నిమిత్తం తన సహకారం తప్పక ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రజలందరికి ప్రభుత్వ పథకాలు వర్తించేలా నిరంతరం కృషి చేస్తూ ప్రజా క్షేత్రంలో ఉండాలని సూచించారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు

● శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

బంట్వారం, మేజర్‌న్యూస్ (జనవరి 28)ః రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం పథకాలను నిష్పక్షపాతంగా చేయబడతానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం బంట్వారంలోని సుధాకర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద 71 మంది లబ్ధిదారులకు 71,08,236 రూపాయల విలువ గల చెక్కులను స్పీకర్ పంపిణీ చేశారు. స్పీకర్ పర్యటనలో భాగంగా బంట్వారం మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 40 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు శరొంపల్లి 30 లక్షలు, తురుమామిడి 40 లక్షలతో చేపట్టే సిసి రోడ్లకు శంకుస్థాపన, ఎన్ఈఆర్జిఎస్ మరియు డిఎంఎఫ్టీ 35 లక్షల నిధులతో బోప్పారం సిసి రోడ్డు పనులకు స్పీకర్ శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా సల్ బత్తాపూర్ లో 30 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు కు స్పీకర్ ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో స్పీకర్ మాట్లాడుతూ...పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల్లో లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకుంటానని శాసనసభ సభాపతి హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధితో ప్రజలకు సేవ చేయడమే ధ్యేయమని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు స్పీకర్ తెలిపారు. రేషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకోవడం నిరంతర ప్రక్రియని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఇంటి స్థలం లేని వారిని గుర్తించి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టుకునేందుకు ఆర్థిక సహాయం అందజేస్తామని ఆయన తెలిపారు. సాగు యోగ్యంలో ఉన్న ప్రతి ఎకరాకి రైతు భరోసా కింద రెండు దఫాలుగా 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని, అభివృద్ధి దిశగా అందరము కలిసి ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. జిల్లాలో పారిశ్రామిక రంగాలను నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తానని స్పీకర్ తెలిపారు. బంట్వారం ప్రాంతంలో కూడా ప్రైవేట్ పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో పిఏసిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో రాములు, ఏపీవో నాగరాజు, పార్టీ మండల ప్రెసిడెంట్ పోచారం వెంకటేశం, తాజా మాజీ ఎంపీపీ శాదిపురం ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి కోటపల్లి సంతోష రాజు, మాజీ జెడ్పిటిసి శివకుమార్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమిత్ అన్సారి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తలారి వెంకటయ్య, అలాగే రొంపల్లి మాజీ సర్పంచ్ రాధాకృష్ణ గౌడ్, కోట సంగమేశ్వర్, రొంపల్లి మాజీ ఎంపీటీసీ భర్త ఆర్ జి శ్రీనివాస్, నాయకులు ప్రభాకర్ యాదవ్, మండల యువ నాయకులుశ్రీకాంత్ వాల్మీకి, నుర్నంపల్లి నర్సింలు వివిధ గ్రామాల నాయకులు ప్రజలు అందరూ పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న దృశ్యం.

# పేదల రాజ్యాన్ని నిర్మించిన పార్టీ సీపీఐ

● ఎర్రజెండా అంటే దోపిడిదారులకు బెదురు

● నిరుపేదలకు ఎర్రజెండా అండా

● కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 28)ః దోపిడి కోటలను కూల్చి పేదల రాజ్యాన్ని నిర్మించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్‌లో సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కె.రామస్వామి అధ్యక్షత సీపీఐ చేవెళ్ల నియోజకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరై ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఎర్రజెండాను చూస్తే నిరుపేదలు హత్తుకుంటారని, భూస్వాములు, దోపిడిదారులు బెదురుకుంటారన్నారు. ఎర్రజెండా భారత గడ్డపై వందేళ్ల వసంతంలోకి అడుగుపెడుతున్న ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. కమ్యూనిస్టులకు అధికారం, పదవులు లేకపోయిన ప్రజల కోసం ప్రాణత్యాగాలు చేసిన గొప్ప సిద్ధాంత పార్టీ అని కొనియాడారు. కమ్యూనిజం సిద్ధంతంతోనే అనేక దేశాల్లో సోషలిస్ట్ రాజ్యాలు ఏర్పడ్డాయని, దోపిడి కోటను కూల్చి పేదల రాజ్యాన్ని నిర్మించిన చరిత్ర అన్నారు. భూస్వాములు, పెట్టుబడిదారులు, దగాకోరులు, భూదందాలు చేసేవారి పట్ల సింహస్వప్నంగా ఉంటుందన్నారు. పేదల కన్నీళ్లు తూడ్చాడానికి భారతగడ్డపై సీపీఐ పార్టీ అవతరించిందన్నారు. భూమి కోసం, భుక్తికోసం, పేదల విముక్తి కోసం నాడే నిజాం రాజుకు వ్యతిరేకంగా, బ్రిటిష్ సామ్రాజ్యావాదులకు వ్యతిరేకంగా పోరాడిందన్నారు. అసెంబ్లీలో పేద కార్మికుల సమస్యలను ప్రస్తావించే సీపీఐ పార్టీ తరపున గెలిచి సమస్యలపై పోరాడుతున్నానని తెలిపారు. గత ప్రభుత్వం పేదల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు.రేవంత్ ప్రభుత్వం పేదల సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. ఈసమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోతు రవిచంద్రాచారి, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ముత్యాల యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభులింగం, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు సత్యనారాయణ, సుభాన్‌రెడ్డి, మంజుల, కృష్ణగౌడ్, మక్బుల్, శివ, ఆయా మండలాల కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# తుల్జా భవాని మాతను దర్శించుకున్న సబితా ఇంద్రారెడ్డి

● అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులు



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 28): సబితా ఇంద్రా రెడ్డి ఆరాధ్య దైవం ఇలవేల్పు మహారాష్ట్రలోని అత్యంత శక్తివంతమైన శక్తిపీఠం తుల్జాపూర్ భవానీ మాత అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... యావత్ తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ నేతలు భారీగా పాల్గొని సబితా ఇంద్రారెడ్డికి తుల్జాపూర్ అమ్మవారి జ్ఞాపికను బహుకరించారు. అమ్మవారి దర్శనం ముగించుకొని సబితా ఇంద్రా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బాలాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేతలు వంగేటి లక్ష్మారెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు రఘునందన్ చారి, భాగ్యనగర్ సహకార బ్యాంక్ డైరెక్టర్ చిగిరింత పెద్ద నరసింహారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, అరవింద్ గౌడ్, పలువురు బాలాపూర్ వాస్తవ్యులు మీర్పేట్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, బోక్క రాజేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ కార్యకర్తలు, మహిళలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## డా. కె. లక్ష్మణ్‌ని కలిసిన బిజెపి నాయకులు..



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 28)ః మనికొండ మున్సిపల్‌లోని బిజెపి నాయకులు, మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో అప్షన్ మెంబర్స్ 5 సంవత్సరాలు పదవి కాలం పూర్తి కావడంతో ఇబ్రహీం బాగ్ లోని రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్‌ని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్‌కుమార్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, శ్వేత, వందన, కో అప్షన్ మెంబర్స్ సిద్దప్ప, నాయకులు పి.సత్యానారాయణ, సి.బీరప్ప, శ్రీనివాస్‌రెడ్డి, రవికాంత్‌రెడ్డి, సిహెచ్. ఇందిరా, శంకర్‌సింగ్, వేణు, రాజేశ్, వెంకటచారి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులను అవమానించడం సరికాదు

● కేంద్ర మంత్రి బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలి

● రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్

● దిష్టి బొమ్మను దహనం చేసిన యూత్ కాంగ్రెస్ నేతలు



మేడిపల్లి మేజర్ న్యూస్ జనవరి 28: అమరవీరులను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్ డిమాండ్ చేశారు.మాజీ ప్రదాని ఇందిరాగాంధీ, ప్రజా గాయకుడు గద్దర్‌కు పద్మ పురస్కారం ఇచ్చేది లేదని అవమానించిన బండి సంజయ్ వాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు మేడ్చల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్ ఆధ్వర్యం యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల్ డిపో వద్ద బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పద్మ అవార్డులు ఇచ్చేది కేంద్రమా? బీజేపీ పార్టీనా అని ప్రశ్నించారు. సేవా, కళ, సాహిత్య, వైద్య రంగాల్లో అందించే సేవలకు గాను పద్మ అవార్డులు ఇస్తారని గుర్తు చేశారు. తెలంగాణ అమరవీరులను, ప్రజాసంఘాలను అవమానించిన బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు చంద్రిక,సాయికిరణ్ రెడ్డి,సురేష్,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మక్ అజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ళ ప్రశాంత్,అరవింద్,నియోజకవర్గం ఉపాధ్యక్షులు కార్తీక్ రెడ్డి,అంజన్ గౌడ్,మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిలుముల అజయ్ కుమార్ రెడ్డి,వినోద్ గోధుమకుంట, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బద్దుల శ్రీకాంత్,మాట్ల వినయ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



బొంరాస్‌పేట్, జనవరి 28 (మేజర్‌న్యూస్): అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను బొంరాస్‌పేట్ పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం ఉదయం దేవనూర్ నుంచి వడిచర్లకు అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకొని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపారు. ట్రాక్టర్ ఓనర్ కం డ్రైవర్ ఖాసీంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు



శామీర్ పేట కట్ట మైసమ్మను దర్శించుకున్న బిజెపి నాయకులు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 28)ః శామీర్ పేట్ కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లంపేట్ గౌరారం జగన్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం, శామీర్ పేట్ మండల కేంద్రంలోని శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారిని బిజెపి నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల సుఖ సంతోషాల కోసం అమ్మవారిని ప్రార్థించామని, రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి విజయాన్ని ఆశిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా, శామీర్ పేట్ మండల బిజెపి అధ్యక్షులుగా కొరివి కృష్ణ ముదిరాజ్ నియామకానికి శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణ ముదిరాజ్ తన నియామకానికి ధన్యవాదాలు తెలుపుతూ, మండల బిజెపి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాగర్ గౌడ్, మల్లేశ్ ముదిరాజ్, రాఘవరెడ్డి, మహేష్, గోపాల్, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చాకల్ పల్లి గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక



చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 28)ః చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో మండల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి మొగులయ్య ఆధ్వర్యంలో గ్రామ కమిటీ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడిగా శ్రీనయ్య, ఉపాధ్యక్షుడిగా పెంటయ్య, ప్రధాన కార్యదర్శిగా బిచ్చయ్య ను గ్రామ కమిటీ సభ్యుల మరియు చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు మాసయ్య, చెన్నయ్య, ఆశాయ్య,భీమయ్య, పెంటయ్య, నర్సింలు, మహేష్, వినోద్, మండల కమిటీ సభ్యులు కొత్తపల్లి చెన్నయ్య, జోగు శ్రీనయ్య, నర్సింలు, మందిపాల్ డిజె కుమార్,చౌడపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అశోక్,గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సంకీర్తన అకాడమీ వార్షికోత్సవం



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీ వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో సంగీత గురువు ఎమ్. సత్యవతి , కృష్ణా రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన సంకీర్తన అకాడమీ ఆఫ్ మ్యూజిక్ 7 వ వార్షికోత్సవం కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించాడు. అనంతరం చిలుక ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ
నేటి ఆధునిక కాలంలో పిల్లలకు చక్కని సంగీతం, సంస్కారం నేర్పించడానికి, మహిళామణులకు తమ రోజు వారి ఒత్తిడి నుండి ఆధ్యాత్మికత, ఉత్సాహం కలగలిపిన చక్కని వ్యాపకంగా ఈ సంగీత తరగతులు ఎంతో ఉపయోగ పడుతున్నాయని అన్నారు. శాస్త్రీయ సంగీత గీతాలు, అన్నమాచార్య కీర్తనలు, ఆధ్యాత్మిక గీతాలతో శ్రోతలను అలరించారు.
ప్రత్యేక అతిథులుగా హాజరైన పంజాబ్ నేషనల్ బ్యాంక్
రిటైర్డ్ మేనేజర్ నరసింగా రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంగీత గురువు నాకల జగదీశ్వరి , సోమయాజులు , యాదవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మైసయ్య , సత్యనారాయణ , వెంకటేశ్వరులు , కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఎన్. మాధవ రెడ్డి , తబలా వాద్యకారులు గంగాధర్, ఇతర సంగీత వాద్యకారులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా మాలలు ఉద్యమించాలి : డా. వి. ఎల్. రాజు పిలుపు



హైదరాబాద్ /మేజర్ న్యూస్ :ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా పోరాటం ఉదృతం చేయాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్. వి. ఎల్. రాజు, మాలలకు పిలుపు ఇచ్చారు. మంగళవారం పాయకరావుపేట. అంబేద్కర్ నగర్ లోని పరివర్తన నిలయం లో జరిగిన మాలమహానాడు రాష్ట్ర నాయకుల సమావేశం లో, డాక్టర్. వి ఎల్. రాజు మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ చేయడానికి మోడీ. చంద్రబాబు. రేవంత్ రెడ్డి, సర్కార్ లు ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపి%శీ%చారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే,మాల. మాదిగ. రెల్లి లతో పాటు జాబితా లోని 59 కులాలకు విద్యా. ఉద్యోగం. ఇతర సామాజిక జీవన రంగాలలో నష్టం జరుగుతుందన్నారు. రాజ్యాంగం కల్పించిన ఉమ్మడి రిజర్వేషన్ లను, వర్గీకరణ పేరుతో ద్వ%శీ%సం చేయడం ద్వారా మొత్తం రిజర్వేషన్ ల ద్వారా చేకూరిన, అవకాశాలను రద్దు చేయడానికి మనువాద పాలకులు,అన్ని అగ్రకుల పార్టీ లు, సామాజిక కుట్రలు కు పాల్పడుతున్నారని, విమ ర్శించారు,రాజ్యాంగం లోని ఆర్టికల్ 341.338 క్లాజ్ 9 నిబంధనలకు వ్యతిరేకంగా, కేంద్రం,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభత్వాలు దళిత జాతులను విచ్చిన్నం చేసి బానిసలుగా మార్చడానికి ప్రయత్నం చేస్తు న్నారన్నారు. ఈ అంశం పైన సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు వెనుక ప్రధాని నరేంద్ర మోడీ, %=ూా% హస్తం ఉన్నదని ఆరోపించారు. గందరగోళ తీర్పు పై భారత పార్లమెంట్ లో చర్చ జరగాలని కేంద్ర సర్కార్ ను డిమాండ్ చేసారు.ఎస్సి వర్గీకరణ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన కమిషన్ ల సిపారసు లను అమలు చేయొద్దని ఆయన డిమాండ్ చేసారు.అంశం పై ఇప్పటికే మాలమహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర హై కోర్ట్ లో %బొ చీ% : 91 అఫ్ 2025 పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని డా. వి. ఎల్. రాజు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ. క్రిమిలేయర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి నెలాఖరు లో ఆంధ్రప్రదేశ్ లోని పాయకరావుపేట లో మాలల సమర భేరి సభ, ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. సందర్బంగా మాలమహానాడు అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గా గొడిచర్ల గ్రామానికి చెందిన బి%ూ%దడి రాజేష్ ను నియమిస్తూ నియామకం ఉత్తరువును అందచేశారు. కార్యక్రమం లో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు.పులి. పాండు రాజు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు మీలా. గోపి.దాసరి రామచంద్రరావు. రాష్ట్ర అధికార ప్రతినిధి బోడపాటి రమణ బాబు.అనకాపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు తట్టా శ్రీనివాసరావు. పాయకరావుపేట అసెంబ్లీ ఇంచార్జ్ బడుగు అచ్చరావు తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు గౌడ్‌కు శుభాభినందనలు వెల్లువ

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బోయినపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆనంద్ బాబు గౌడ్ ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి డివిజన్ అధ్య క్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాభినందనలు తెలిపారు. ఈ సంద ర్భంగా జీడి సంపత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..బోయినపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఆనంద్ బాబు గౌడ్ నియమితులు కావడం తమందరికి ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# ఎమ్మార్పీఎస్ గుండాల గ్రామ కమిటీ అధ్యక్షులుగా శ్రీనివాస్



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 28)ః దోమ మండల పరిధిలోని గుండాల గ్రామం లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ వేశారు. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పోతురెడ్డి పల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డి . వెంకటయ్య ను ఉపాధ్యక్షులు సి.దస్తయ్య ఎం. కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆర్ . బందెయ్య మరియు ఉపాధ్యక్షులు వెంకటేష్ ప్రధాన కార్యదర్శి దస్తయ్య పోరాటాల రామన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.


# పోస్టాఫీసులో డబ్బులు స్వాహా

## కేసులో నేరస్తుడికి రెండేళ్ల జైలు శిక్ష



కొడంగల్, జనవరి 28 (మేజర్ న్యూస్): కొడంగల్ పోస్టాఫీసులో ఖాతాదారుల డబ్బులు స్వాహా కేసులో నేరస్తుడికి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ కొడంగల్ మున్సిఫ్‌కోర్టు న్యాయమూర్తి శ్రీరామ్ తీర్పునిచ్చినట్లు కొడంగల్ ఎస్సై జీవి.సత్యనారాయణ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు... గత 10 సంవత్సరాల క్రితం కొడంగల్ పట్టణంలోని బాలాజీనగర్ బ్రాంచీ పోస్టాఫీసులో జరిగిన డబ్బుల అక్రమ దుర్వినియోగం విషయంపై ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ నవీన్‌కుమార్, మేల్ సర్వీసెస్ రాములు, బుచ్చయ్యతో కలిసి తనిఖీ చేశారు. రూ. 74,340కు సంబంధించిన ఎలాంటి లావాదేవీలు లేకపోవడంతో బీపీఎం గోపాలకృష్ణను ప్రశ్నించగా అందుకు సంబంధించిన లెక్కలు లేవని, అట్టి డబ్బులను తన సొంత ఖర్చుల కోసం వాడుకున్నానని చెప్పడంతో రూ. 74,330కు సంబంధించిన అన్నీ డాక్యుమెంట్స్‌ను సీజ్ చేశారు. ఈ సంఘటనపై ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ నవీన్‌కుమార్ ఫిర్యాదు మేరకు గోపాలకృష్ణపై యు/ ఎస్ 420, 406, 409 సెక్షన్‌ల కింద కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో అప్పటి ఎస్సై ప్రవీణ్‌కుమార్ కేసు నమోదు చేశారు. అనంతరం ఎస్సై సత్యనారాయణరెడ్డి నేరాభియోగపత్రం కోర్టులో దాఖలు చేయగా మంగళవారం కోర్టు తుది తీర్పును వెలువర్చింది. డబ్బుల దుర్వినియోగం కేసులో నేరస్తుడికి రెండేళ్ల జైలు శిక్ష, రూ. 1,000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శ్రీరామ్ తీర్పునిచ్చినట్లు ఎస్సై తెలిపారు.

## భూ ప్రకంపనలతో భయాందోళనకు గురైన ప్రజలు..!



కొడంగల్, జనవరి 28 (మేజర్ న్యూస్): కొడంగల్ మండలంలోని అంగడిరైచూర్, అన్నారం, టేకుల్‌కోడ్, ఇందనూర్, లక్ష్మీపల్లి గ్రామాల్లో భారీ శబ్ధాలతో భూ ప్రకంపనలతో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. మంగళవారం రాత్రి 7:12 గంటలకు ఇళ్లలోని వస్తువులు, సామాగ్రి చెల్లాచెదురుగా పడటంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సోమవారం కూడా భారీ శబ్దాలతో భూ ప్రకంపనలు రావడంతో భయాందోళనకు గురైనట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు.